## ఆకట్టుకున్న విద్యార్థుల బాలసభ



**ఆమనగల్లు, ఆగస్టు30, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో శుక్రవారం బాలసభ నిర్వహించారు. వందేమాతరం ఫౌండేషన్, అక్షర జ్యోతి ప్రగ్యా సంయుక్త ఆధ్వర్యంలో బాలసభ ఏర్పాటు చేయగా, విద్యార్థుల నుండి మంచి స్పందన లభించింది. బాలసభలో విద్యార్థులు డీఈఓ, ఎంఈఓ, హెచ్ఎంలుగా వ్యవహరించి పలు అంశాలపై ప్రసంగించారు. ఆటలు ఆడి పాటలు పాడి సందడి చేశారు. హాస్యకథలతో సభలో నవ్వులు పూయించారు. ఈసంధర్బంగా నిర్వహకులు మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి దోహదపడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆచారీ, కృష్ణయ్య, అశోక్‌రెడ్డి, మాధవి, సుజాత, జ్యోతి, మాలతి, వనీత, కుసుమలత, మేరీనీలిమ, పద్మ, రమాదేవి, రామస్వామి, శ్రీధర్, వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధి శ్యామల తదితరులు ఉన్నారు.




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త


## కుల వివక్ష చూపితే కఠిన చర్యలు : ఎస్ఐ

**బొంరాస్‌పేట్,ఆగష్టు 30 ప్రభాతవార్త** సమాజంలో అంటరానితనం కుల వివక్ష చూపితే బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై అబ్దుల్ రవూఫ్ అన్నారు.శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మెట్లకుంట గ్రామంలోని రైతు వేదికలో గ్రామ ప్రజలకు చట్టాలపై ఎస్సై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాల్లో యువత దేశ అభివృద్ధిపై కృషి చేయాలని కుల వివక్షలను రూపు మాపాలని ఆకాంక్షించారు. అలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై ఎస్సీ,ఎస్టీ కేసులు నమోదు చేయబడుతాయని అన్నారు.ఇతర కేసుల మాదిరిగా కాకుండా ఎస్సీ,ఎస్టీ కేసులపై త్వరితగతిన చర్యలుంటాయని తెలిపారు.కావున సమాజంలో పౌరులందరూ సమానంగా ఉండాలని కోరారు.సమాజంలో అందరూ కలిసికట్లుగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ట్రైబల్ అధికారి శంకర్,ఆర్ఐ శిరీష,ఏఎస్సై రాములు, పంచాయతీ కార్యదర్శి సిద్దు,జైపాల్‌రెడ్డి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లేశం

## డైట్ అతిథి అధ్యాపకుల ఎంపికను రద్దు చేయాలి

**వికారాబాద్,ఆగష్టు 30, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో నిర్వహించిన అతిథి అధ్యాపకుల ఎంపికను రద్దు చేయాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం డిమాండ్ చేశారు. అతిథి అధ్యాపక ఎంపికలో అవకతవకలు జరిగాయని, నిబంధనలకు విరుద్ధంగా, న్యాయ నిర్ణేతల పక్షపాత వైఖరి బంధుప్రీతితో జరిగిందని పేర్కొంటూ ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు, జిల్లా విద్యాధికారి కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోధన డెమో ఆధారంగా ఈ ఎంపిక చేస్తున్నట్లు తెలిపిన డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభను గుర్తించకుండా పక్షపాత వైఖరి అవలంభించారని పేర్కొన్నారు. ప్రతిభగల అభ్యర్థులకు అన్యాయం చేస్తూ న్యాయ నిర్ణేతలు వారి బంధువులకు ఇప్పించుకున్నారని ఆరోపించారు. దీంతో ఉపాధ్యాయ శిక్షణ అభ్యర్థులకు సరైన బోధన జరగదని, తద్వారా వారు విద్యార్థులకు బోధించే పాఠాలలో నాణ్యత లోపించి అనేకమంది జీవితాలు నాశనం అవుతాయని అభిప్రాయపడ్డారు. సమాజానికి నష్టం కలిగించే ఈ ప్రిన్సిపల్ న్యాయ నిర్ణేతలు చేపట్టిన ఎంపికను వెంటనే రద్దుచేసి తిరిగి ఎంపిక ప్రక్రియ చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కే.సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్, తాండూరు డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్,కంట్రోల్ యూనిట్లను ఈవీఎంల గిడ్డంగికి తరలించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



ఈవీఎంల గిడ్డంగిని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** బ్యాలెట్,కంట్రోల్ యూనిట్లను ఈవీఎంల గిడ్డంగికి తరలించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు.శుక్రవారం మార్కెట్ యార్డులో చేవెళ్ల పార్లమెంటరీకి సంబంధించిన బ్యాలెట్,కంట్రోల్ యూనిట్లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల సీళ్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,అధికారుల సమక్షంలో తెరిచారు. వికారాబాద్,తాండూరు ,పరిగి శాసనసభ నియోజకవర్గాల బ్యాలెట్,కంట్రోల్ యూనిట్‌లను జాగ్రత్తగా పట్టణ కేంద్రంలోని ఈవీఎంల జిల్లా గిడ్డంగికి తరలించి భద్రపరిచాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్,సుధీర్,ఆర్డీవోలు వాసు చంద్ర,శ్రీనివాస రావు,తహసీల్దార్‌లు, లక్ష్మీనారాయణ,తారా సింగ్, ఆనంద్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నయామత్ అలీలు,ఉన్నారు.

## దోమలు యమ డేంజర్

### డివిజన్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ

షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 30) : డెంగ్యూ జ్వరాల పట్ల ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని షాద్‌నగర్ డివిజన్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో బన్సీలాల్ ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో స్థానిక వైద్య సిబ్బంది తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ డివిజన్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ ఈ సీజన్‌లో ఈగలు, దోమల వల్ల వచ్చే వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధి, వాంతులు, విరేచనాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని అన్నారు. ఎంపీడీవో బన్సీలాల్ మాట్లాడుతూ దోమలు ప్రజా ఆరోగ్యానికి ప్రధాన శత్రువులని, ఇంటి పరిసరాలను పారిశుద్ధ్యంతో కాపాడుకోవాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు మాట్లాడుతూ పరిసరాలలో అనాఫిలిస్, క్యూలెక్స్, మాన్సోనియా, ఎడిస్, ఆర్మీజీరస్ అనే ఐదు రకాల దోమలు పెరుగుతున్నాయని, అవి కుట్టడం వల్ల జ్వరాలు, ఇతర వ్యాధులు వస్తాయని అన్నారు. ఎడిస్ దోమతో డెంగ్యూ వస్తుందని హెచ్చరించారు.డాక్టర్లు నాగేంద్రబాబు, హరికిషన్, స్రవంతి, అమృత జోసెఫ్, నిఖిత, రాఘవేందర్, సిహెచ్‌వో నాగేష్, ఎంపీహెచ్‌వోలు శ్రావణ్ కుమార్, ఉపేందర్ రెడ్డి, పిహెచ్ఎన్ లుధియా,హెల్త్ సూపర్‌వైజర్లు అమృత, సువర్ణ, పుష్ప తదితర ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డాక్టర్ విజయలక్ష్మీ

# వినాయక నిమజ్జనానికి పక్కా ఏర్పాట్లు

**మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్**
**ప్రతి చెరువుకు ఒక నోడల్ అధికారి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని 17చెరువుల వద్ద వినాయక నిమజ్జనాల కోసం సంబంధిత అధికారులు తగు ఏర్పాట్లు సిద్ధం చేయాలని, ప్రతి చెరువుకు ఒక నోడల్ అధికారి,టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఉండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండ పకడ్బంధీగ ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై సమన్వయ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు, నిమజ్జనాలు జరగనున్నందున పకడ్బంధీగ ప్రణాళికలతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన రూట్‌మ్యాప్‌లను సిద్ధం చేయాలని, రోడ్డుల మరమ్మతు పనులు చేపట్టాలని ఆర్‌అండ్‌బి అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనాలకు ఉపయోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారులు సర్టిఫై చేయాలన్నారు. ప్రతి గణేశ్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, నిమజ్జనాలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చూడాలని పోలీసు అధికారులకు సూచించారు. చెరువుల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు, సిబ్బందితో టీమ్‌లను శిబిరాల వద్ద ఏర్పాటు చేయాలన్నారు. 24గంటలు షిఫ్టుల వారీగ ఉండేలా ప్రజలకు కనిపించేలా ఉండాలని, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. అదే విధంగ అంబులెన్స్‌లను కూడ అందుబాటులో ఉండేలా, అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లటానికి దారి క్లియర్ ఉండేలా చూడాలన్నారు. చెరువుల వద్ద గతంలో కన్నా గజ ఈతగాళ్లను కూడ అందుబాటులో ఉంచాలని జిల్లా మత్స్యశాఖ అధికారికి సూచించారు. నిమజ్జనం స్థలాల వద్ద భారీ క్రేన్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరా కూడ నిరంతరంగ ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జనం కేంద్రం వద్ద అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, నిమజ్జనాల వద్ద విద్యుత్ తీగల సమస్య లేకుండ చూడాలని లైన్‌మెన్‌లు, సంబంధిత అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకరాగ అధికారులు వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికాగుప్త, విజయేందర్‌రెడ్డి, రాచకొండ డిసిపి కరుణాకర్, పోలీసు, ట్రాఫిక్, మత్స్య, వైద్య, అగ్నిమాపక, ఆర్‌అండ్‌బి, పొల్యూషన్, విద్యుత్, జలమండలి శాఖల అధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆయా మున్సిపాల్టీల కమిషనర్లు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సమీక్షాలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి,డిసిపి కరుణాకర్, పాల్గొన్న వినాయక ఉత్సవ నిర్వాహకులు, సంబంధిత అధికారులు





రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా అధికారి నర్సింహ్మారావు

## షాద్‌నగర్ అసెంబ్లీలో రూ.170 కోట్ల రుణమాఫీ

**రంగారెడ్డి జిల్లా వ్యవసాయశాఖ అధికారి నర్సింహ్మారావు**
**సాంకేతిక కారణాలతో పదిశాతం రుణమాఫీల జాప్యం**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 30) :** షాద్‌నగర్ నియోజకవర్గంలో కేవలం పదిశాతం మంది రైతులకు మాత్రమే వివిధ సాంకేతిక కారణాల చేత రుణమాఫీ జరగలేదని, నియోజకవర్గంలో దాదాపు రూ.170 కోట్ల రుణ మాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింహ్మ రావు స్పష్టం చేశారు. శుక్రవారం షాద్‌నగర్ పరిధిలోని కందివనం, చటాన్‌పల్లి గ్రామాల్లో కుటుంబ నిర్ధారణకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు రాజారత్నం, మండల అధికారి నిశాంత్ కుమార్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి నర్సింహ్మారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో 22,579 మందికి 170 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందని వివరించారు. వివిధ సాంకేతిక కారణాల చేత ఓ పదిశాతం మందికి మాత్రమే వారి ఖాతాల్లో డబ్బు జమ కాలేదన్నారు. దీనికోసం వ్యవసాయ శాఖ మండల, విస్తరణ అధికారులు గ్రామాల్లో పర్యటించి, ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో పెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం మండల పరిధిలోని ప్రతి గ్రామంలో నిర్వహించి రుణమాఫీకి సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కరించి అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నిశాంత్ కుమార్, విస్తరణాధికారి తేజ్ కుమార్, గోవర్ధన్, రాంబాబు, ప్రణీత, మాజీ సర్పంచ్ మొబీన్ గోరి, మాజీ వార్డు సభ్యులు సద్దాం గోరి, మాజీ ఉప సర్పంచ్ సింగారం సుదర్శన్ తదితర రైతులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ ఆశీస్సులతో చల్లగా ఉండాలి

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



కోట మైసమ్మ దేవాలయంలో పూజలకు హాజరైన ఎమ్మెల్యే

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 30) :** కోట మైసమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉంటారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. పట్టణంలోని రైతు కాలనీలో గల కోట మైసమ్మ దేవాలయ నిర్మాణం జరిగి మొదటి వార్షికోత్సవం జరుగుతున్న సందర్భంగా ప్రత్యేక హోమం, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమానికి పలువురు భక్తులు, స్థానిక నాయకులు హాజరయ్యారు. వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, కాంగ్రెస్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, గంగ్రాతి బాల్‌రాజ్ గౌడ్, మురళీ మోహన్, కొత్తూరు నేత సుదర్శన్ గౌడ్, కృష్ణారెడ్డి, సింగారం సుదర్శన్, కట్ట వెంకటేష్ గౌడ్, పుల్లారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్‌రెడ్డి, రంగనాథ్, శరత్, రాఘవేందర్ గౌడ్, కౌన్సిలర్ ప్రతాప్‌రెడ్డి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో అన్నదానం కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పదకొండు వేల రూపాయలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కమిటీ నాయకులు శుక్రవర్ధన్ రెడ్డి, కె.పి., వెంకటేశ్వర్‌రెడ్డి, మల్లేష్ గౌడ్, బుచ్చయ్య, వెంకట్‌రాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, బాలయ్య, గంధం ఆనంద్, గంధం శ్రీనివాస్, సర్వేశ్వరప్ప, మెకానిక్ గోపాల్‌రెడ్డి, చెర్క శివ, జగన్ గౌడ్, రవి, కార్తీక్ గౌడ్, గంగమోని సత్తయ్య, మంగ మధు, శంకరయ్య యాదవ్, కట్ట శ్రీనివాస్ గౌడ్, అదేవిధంగా బీజేపీ నాయకుడు మల్చాలం మురళీ తదితరులు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరయ్యారు.

# రాజాబహదూర్ వెంకటరాంరెడ్డి ఆశయసాధనకు కృషి

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



విగ్రహా ఏర్పాటుకు స్థల పరిశీలిన చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, తదితరులు

**షాద్‌నగర్‌రూరల్, ఆగస్టు 30, (ప్రభాతవార్త) :** ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ, విద్యా వికాసానికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి రాజాబహదూర్ వెంకట్‌రాంరెడ్డి కొత్వాల్ అని ఆయన సేవలను భవిష్యత్తు తరాలు స్మరించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మెల్యే ప్రభుత్వ కార్యాలయంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి నేతృత్వంలో రెడ్డి సేవా సమితి షాద్‌నగర్ అధ్యక్షుడు మదన్మోహన్‌రెడ్డి మహిళా సంఘం అధ్యక్షురాలు అరుంధతి, యువజన సంఘం అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు లట్టుపల్లి మోహన్‌రెడ్డి, ప్రముఖ్య న్యాయవాదులు చెంది మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, యువ న్యాయవాది శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యేను కలుసుకున్నారు. పట్టణంలో రాజా బహదూర్ వెంకట్‌రాంరెడ్డి కొత్వాల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న క్రమంలో ప్రభుత్వం తరపున సహకరించేందుకు రెడ్డి సేవ సమితి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... సమాజానికి ఉపయోగపడే విధంగా ఎలాంటి స్వార్థ చింతన లేకుండా ప్రజా సంక్షేమం కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో గౌరవం అని అన్నారు. రెడ్డి సేవా సమితి ఏర్పాటు చేయు విగ్రహానికి తన వంతు ప్రభుత్వ సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ నగరానికి కొత్వాల్ (నేటి నగర పోలీస్ కమీషనర్ స్థాయి పదవి)గా పనిచేసిన రాజా బహదూర్ వెంకట్‌రాంరెడ్డి గొప్ప దాతగా, ప్రజాసంక్షేమానికి పాటుపడ్డ వ్యక్తిగా ప్రతిష్ట పొందారని అన్నారు.

### విగ్రహా ఏర్పాటుకు స్థల పరిశీలన

షాద్‌నగర్‌లో ప్రముఖ విద్యా వైతాళికుడు రాజాబహదూర్ వెంకట్‌రాంరెడ్డి కొత్వాల్ విగ్రహానికి శ్రీకారం చుట్టే ప్రక్రియలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి సేవా సమితి సభ్యులు తదితరులు విగ్రహా ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఇది వరకు ఏర్పాటు చేసిన ప్రముఖుల విగ్రహాల పక్కనే రాజా బహదూర్ వెంకట్‌రాంరెడ్డి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, రెడ్డి సేవా సమితి సభ్యులు చెంది మహేందర్‌రెడ్డి, గుండుబావి శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన ఆదర్శపాఠశాల విద్యార్థినులు

**పురుగుల అన్నం, నీళ్ల చారు**
**తినలేమంటున్న బాలికలు**
**పాఠశాలను సందర్శించిన డీఈవో**

**శంషాబాద్, ప్రభాతవార్త, (ఆగస్టు 30) :** ప్రతి రోజు పెడుతున్న పురుగుల అన్నం నీళ్ల చారు తినలేమంటూ శంషాబాద్‌లోని పాలమాకుల ఆదర్శపాఠశాల విద్యార్థినులు శుక్రవారం రోడ్డుపై బైఠాయించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాలమాకులలో ఉన్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థినులు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై దాదాపు మూడు గంటలు బైఠాయించారు. రంగారెడ్డి జిల్లా డిఈవో సుసింధర్ రావు వచ్చి విద్యార్థులను సంప్రదించి వారి ఆందోళనను విరమింపజేశారు. ఆదర్శపాఠశాలో గత కొంతకాలంగా విద్యార్థులకు సరైన భోజన వసతి కల్పించడం లేదని ప్రతిరోజు పురుగుల అన్నం నీళ్లచారుతో కడుపు నింపుకోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తి చేశారు. ఈ విషయమై శుక్రవారం సంబంధిత ఉపాధ్యాయులను విద్యార్థులు నిలదీయడంతో కోపోద్రిక్తులైన ఉపాధ్యాయులు ఓ విద్యార్థి కంట్లో కారం చల్లారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి బైఠాయించి ఆందోళన చేయడంతో శంషాబాద్ మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ నాయక్ వచ్చి వారిని బుజ్జగించడానికి ప్రయత్నించినప్పటికీ వారు పట్టించుకోలేదు. దీంతో రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశింధర్ రావుకు సమాచారం అందించగా ఆయన వెంటనే అక్కడికి వచ్చి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇకపై ఎలాంటి పొరపాట్లు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు.



ఆందోళన చేస్తున్న విద్యార్థినులు

## జాతీయ క్రీడా దినోత్సవం పోటీలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, ప్రభాతవార్త**

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగ జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించి వివిధ క్రీడల పోటీల్లో విజేతలకు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా బహుమతులను అందజేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం జరిగింది. అయితే గురువారం హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్యచంద్ జయంతి సందర్భంగ జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యువజన, క్రీడల అధికారి ఆధ్వర్యంలో క్రీడా పోటీలు జరిగాయి. దీనిలో గెలుపొందిన వారికి బహుమతులను అదనపు కలెక్టర్ రాధికాగుప్త అందజేశారు. దీనిలో కలెక్టరేట్ ఎఒ రాంమోహన్, జిల్లా యూత్,క్రీడల అధికారి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 1న పింఛను ద్రోహ దినం

**మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్**
**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ వద్ద సెప్టెంబరు 1న ఉదయం 10గంటలకు పింఛను ద్రోహ దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద పింఛను ద్రోహ దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని టిఎన్‌జిఓస్ ఆఫీస్ బేరర్లు, యూనిట్ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీల ప్రతినిధులు, ఉద్యోగులు, అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాశ్ కోరారు.

## గౌడన్న సేవలు భేష్

**షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే సి. ప్రతాప్‌రెడ్డి**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 30) :** షాద్‌నగర్ పట్టణంలో గౌడ సంక్షేమ సంఘం నేతల సేవలు భేష్ అంటూ షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి కితాబునిచ్చారు. శుక్రవారం గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కల్లు డిపోలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు పలువురు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని స్వాగతించి సన్మానించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా కార్యక్రమానికి హాజరు కాలేకపోయానని చెప్పారు. అందుకే అమ్మవారిని దర్శించుకొని గౌడ సంఘం నేతలకు అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంచన్‌పల్లి శివశంకర్ గౌడ్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, అగ్గనూరు బస్వం, కట్ట వెంకటేష్ గౌడ్, కృష్ణారెడ్డి, గంగమోని సత్తయ్య, గౌడ సంఘాల నాయకులు రంగారెడ్డి జిల్లా గీత వృత్తిదారుల సంఘం అధ్యక్షులు తాళ్ల శ్రీశైలం గౌడ్, చేగూరి రామకృష్ణ గౌడ్, పోలేపల్లి శివలింగం గౌడ్, మాజీ ఎంపీపీలు మణికొండ రంగయ్య గౌడ్, వన్నాడ ప్రకాష్ గౌడ్, శివరాములు గౌడ్, పోలేపల్లి శ్రీనివాస్ గౌడ్, అల్వాల రామస్వామి గౌడ్, రొల్ల ఆంజనేయులు గౌడ్, నీల రవిగౌడ్, వెంకటేష్ గౌడ్, కోటి లింగంగౌడ్, నవీన్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు నక్క మల్లేష్ గౌడ్, కొమ్మగంటి జగన్ గౌడ్, జి. రాములు గౌడ్, పాలకొండ శేఖర్ గౌడ్, విఠల్ గౌడ్, శేఖర్ గౌడ్, రవీందర్ గౌడ్ (బాబు), లక్ష్మయ్య గౌడ్, సత్తయ్య గౌడ్, జె. రాఘవేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిని సన్మానిస్తున్న గౌడ సంఘం నేతలు



లారి ఓనర్స్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## లారి కార్మికుల సేవలు మరువలేనివి

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 30,(ప్రభాతవార్త):** నిత్యం రవాణా చేస్తూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోంటు జనీవనానికి సహాకరిస్తున్న లారి కార్మికుల సేవలు మరవలేనివని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం లారి ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ నూతన కమిటీల ఎన్నిక కార్యక్రమాన్ని మాజి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషణ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ సాదిక్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పడు లారి ఓనర్స్‌కు అండగ ఉంటుందని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండి ఆబేద్, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ ఖలీల్, జనరల్ సెక్రెట్రిగా ఫర్నుద్దిన్, జాయింట్ సెకరెటరిగా ఆసిఫ్, కోశాధికారిగా ఇబ్రహిం, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా నర్సింహులు, నాజీం, షఫీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు. కృష్టారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చిట్టెం ధామోదర్‌రెడ్డి, ఖాదర్‌గోరి, యాదయ్య, పురుశోత్తంరెడ్డి, మంగులాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

### ప్రతి ఒక్కరు భక్తి భావంతో దైవానుగ్రహం పొందాలి

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్**



వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు

**కడ్తాల్,ఆగష్టు 29 ప్రభాతవార్త :** శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ పద్మశ్రీ దంపతుల ఆధ్వర్యంలో తన నివాసంలో భక్తి శ్రద్ధలతో వరలక్షీత్మ వ్రతం నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మహిళలు పెద్ద ఎత్తున హాజరై విఘ్నేశ్వరుని పూజ, కుంకుమార్చన వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. మహిళలు అమ్మవారికి పెద్ద ఎత్తున హారతిని అందించారు. అతిథులు ముత్తయిదువలకు పసుపు, కుంకుమ అందజేశారు. కార్యక్రమంలో జయప్రకాష్‌జైన్, లింగమయ్యగౌడ్, ప్రభావతి, తహసిల్దార్ జయశ్రీ, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నరసింహ, మాజీ జడ్పీటిసి శ్రీపాద శ్రీనివాస్‌రెడ్డి, గంప శ్రీను, వెంకటేష్, శ్రీనివాస్‌యాదవ్, ఆరోగ్యరెడ్డి, అయిల్ల లక్ష్మమ్మ ఉమాదేవి, రేణుక, హేమలత, సాధన, పుష్ప, స్వప్న, సుమతమ్మ, జగదీశ్వర్‌గౌడ్, పలనేష్‌గౌడ్, సుగంధ్‌గౌడ్, శ్వేత పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త 100 సభ్యత్వ నమోదు చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**కొత్తూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** బీజేపీ పార్టీ ప్రతి కార్యకర్త వంద మంది సభ్యత్వలకు తగ్గకుండా కృషి చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, రంగారెడ్డి ప్రధాన కార్యదర్శి ఆశోక్‌గౌడ్ అన్నారు. శుక్రవారం కొత్తూర్ మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షులు మంగలి రమేష్ ఆధ్వర్యంలో కొత్తూర్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, రంగారెడ్డి ప్రధాన కార్యదర్శి దేపల్లి ఆశోక్‌గౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....నరేంద్రమోడీ నాయకత్వంలో దేశంలో 50కోట్ల సభ్యత్వాలే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రతి బూత్ అధ్యక్షులు ప్రతి నాయకుడు కనీసం 100 సభ్యత్వాలు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి అవసరమన్నారు. ఈకార్యక్రమంలో యువమోర్చా సీనియర్ నాయకులు రణధీర్‌గౌడ్, యువమోర్చా మండల అధ్యక్షుడు అంబటి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి జె.కుమార్, జె.గణేష్, జి.ప్రశాంత్, నరసింహా, మధుసూదన్, ఎం.ప్రశాంత్, విక్రమ్‌రెడ్డి, రఘుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## న్యాయం చేయకపోతే ఉద్యమిస్తాం

**షాద్‌నగర్ ముదిరాజ్ సంఘం నేత అంచె రాములు**



చేపల మృతి ఘటనపై మాట్లాడుతున్న ముదిరాజ్ నేత అంచె రాములు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (ఆగస్టు 30) :** షాద్‌నగర్ పట్టణ మున్సిపల్ పరిధిలోని చటాన్‌పల్లి గ్రామంలో ఉన్న సూరమోని సముద్రం చెరువులో చేపలు మృత్యువాత పద్ద ఘటనపై షాద్‌నగర్ ముదిరాజ్ సంఘం నేత అంచె రాములు శుక్రవారం స్పందించారు. చటాన్‌పల్లి శివారులోని చాక్లెట్ కంపెనీ కాలుష్యం వల్లనే తమ చేపలు చనిపోయాయని అంచె రాములు ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులకు న్యాయం చేస్తామని చెప్పిన కంపెనీ ప్రతినిధులు శనివారం కల్లా ఆదుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. చెరువులో చేపలు విషంతో చనిపోయాయా, లేక పరిశ్రమ కాలుష్యం వల్ల చనిపోయాయా అని ల్యాబ్ రిపోర్ట్ వస్తుందని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. పరిశ్రమ నుండి వెలువడుతున్న కాలుష్యం వల్ల చెరువులో చేపలకు ఆక్సీజన్ కరువై చనిపోతున్నాయని రాములు ఆరోపించారు. ఈ చెరువు ద్వారా అనేక మత్స్యకార కుటుంబాలకు ఏటా పాతిక లక్షల ఆదాయం సమకూరుతుందని వివరించారు. మత్స్యకారులకు వెంటనే కంపెనీ ఆర్థిక సాయం ఇవ్వకపోతే ముదిరాజ్ సంఘం సభ్యులతో చర్చించి పెద్ద ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అంచె రాములు వెంట ముదిరాజ్ సంఘం నాయకులు మంగ మధు, గడ్డమీది రమేష్ తదితరులు ఉన్నారు.

**8వ ప్రదేశంగా అల్-ఫాఆర్కియాలజికల్**

సౌదీ ఇప్పుడు ఎనిమిదియునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్‌లకు నిలయంగా ఉంది. ఆల్ఫా ఆర్కియాలజికల్ ఏరియా అరేబియా నడిబొడ్డున ఉన్నపురాతన వాణిజ్య మార్గాల వ్యూహాత్మక ప్రదేశంలో ఉంది.

# కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో కాంగ్రెస్ నాయకుల అలజడి

## తమ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెక్కులు ఎలా పంచుతారని నిలదీత



మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్, బిజెపి నాయకులు వాగ్వివాదం



అధికారులను నిలదీస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మేడ్చల్, ఆగస్టు 30. ప్రభాతవార్త :** తమ నాయకుడు రాకముందే కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఎలా పంచుతారని మేడ్చల్‌లో కాంగ్రెస్ నాయకులు వాగ్వివాదానికి దిగి సభను రసాబాసగా మార్చారు. మేడ్చల్ మండలం, గుండ్లపోచంపల్లి, మేడ్చల్ మున్సిపాలిటీల పరిధిలోని లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డిలు శుక్రవారం ఉదయం పంపిణీ చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే అక్కడి నుండి బయలు దేరి వెళ్లిపోయిన అనంతరం మేడ్చల్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యక్రమానికి విచ్చేసి తమ నేత, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ రాకుండా చెక్కుల పంపిణీ ఎలా చేపడుతారని ప్రశ్నిస్తూ సభలో గందరగోళం సృష్టించారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీరు బిజెపి, బిఆర్ఎస్ పార్టీ తొత్తులా అంటూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సుదర్శన్‌రెడ్డి, మురళీ, భూషణం, రవీందర్ తదితర నాయకులు అధికారులను నిలదీశారు. దీంతో అధికారులతో పాటు బిఆర్ఎస్ నాయకులు నచ్చ జెప్పే ప్రయత్నం చేస్తుండగా ఎమ్మెల్యే ఐతే చెక్కులు ఎలా పంచుతారని కొందరు కాంగ్రెస్ నేతలు ఎదురు ప్రశ్నిస్తూ వాగ్వివాదానికి దిగారు. దీంతో బిఆర్ఎస్ నాయకులు అడ్డుపడి ప్రోటో కాల్ అంటే మీకు తెలుసా అంటూ, ఇచ్చిన సమయానికి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగిందని కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. ఈ క్రమంలో ఇరు పార్టీల నాయకులు బాహబాయికి దిగడంతో సమావేశ మందిరం అలజడిగా మారింది. కార్యక్రమానికి విచ్చేసిన లబ్ధిదారులకు విషయమేమి అర్థక కాక మిన్నకుండిపోయారు. చివరకు మేడ్చల్ డీటీ సునీల్ కుమార్ కల్పించుకుని ఇక ముందు ఇలా పొరపాటు కాకుండా చూస్తానని, తన పొరపాటు ఉంటే క్షమించాలని కోరడంతో నాయకులు సద్దుమనిగి అక్కడి నుండి వెళ్లిపోయారు

**ప్రోటోకాల్ కూడ తెలియకుండా మాట్లాడటం సబబు కాదు**

అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయగా వారు ఎలా పంచుతారని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించడం ఎంతవరకు సమంజసమని మేడ్చల్ బిఆర్ఎస్ నేతలు అన్నారు. ప్రోటోకాల్ గురించి కాంగ్రెస్ నేతలకు కనీసం తెలుసా అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, నాయకులు రాజమల్లారెడ్డి, భాగ్యరెడ్డి తదితరులు ప్రశ్నించారు. అధికారిక కార్యక్రమంలో పార్టీ నాయకులు వచ్చే వరకు ఎందుకు వేచి ఉండాలని, ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిదులుగా ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రభుత్వం మంజూరి చేసిన చెక్కులను పంపిణీ చేయడాన్ని వారు తప్పు పట్టడం సమంజసం కాదన్నారు. ప్రోటోకాల్ గురించి తెలుసుకుని మాట్లాడితే బాగుండేదని వారు మీడియాతో తెలిపారు.

**సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్‌బాబుకు ఫిర్యాదు చేస్తాం**

రాష్ట్ర ప్రభుత్వం మంజూరి చేసిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను తమ పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ రాకముందే లబ్ధిదారులకు పంపిణీ చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు అరోపించారు. మేడ్చల్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మేడ్చల్ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవరావు విలేకరులతో మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తమ పార్టీ ఇంచార్జ్‌ని అహ్వానించి ఆయన రాకముందే లబ్ధిదారులకు వాటిని అందజేసి తమను, తమ పార్టీ నేతను అవమానపరిచారని వారు అన్నారు. వచ్చే వరకు ఆగకుండా ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇంజార్జ్ మంత్రి శ్రీధర్ బాబుకు ఫిర్యాదు చేస్తామిని వారు తెలిపారు.

## శామీర్‌పేట ఎస్ఐ ఘనంగా వీడ్కోలు

**శామీర్‌పేట, ఆగస్టు 30, ప్రభాతవార్త** శామీర్‌పేట పోలీస్ ఎస్ఐ మునీందర్ నార్సింగ్ పిఎస్‌కు బదిలీ కావటంతో ఆయనకు తోటి ఎస్ఐలు, సిబ్బంది వీడ్కోలు పలికి ఘనంగ సన్మానించారు. శుక్రవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మునీందర్ నార్సింగ్ పిఎస్‌కు బదిలీ కావటంతో ఆయనను సన్మానించి వీడ్కోలు పలికారు. శామీర్‌పేట ఎస్ఐగా సుమారు రెండున్నర ఏళ్లకు పైగానే మునీందర్ విధులు నిర్వహించి అందరిలో గుర్తింపును పొందారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హారిక, నాయక్, పర్శరామ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడు పదవీ విరమణ

**శామీర్‌పేట, ఆగస్టు 30, ప్రభాతవార్త** తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.రాంచంద్రం పదవీ విరమణ చేయటంతో జిల్లా పిఆర్‌టియు తెలంగాణ పలువురు నాయకులు పాల్గొని ఘనంగ సన్మానించి అభినందించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా డిఇఒ విజయకుమారి పాల్గొని సన్మానించటం జరిగింది. పదవీ విరమణ చేసిన ఎ.రాంచంద్రం సేవలను పలువురు ఉపాధ్యాయ నాయకులు ప్రశంసించి కొనియాడి ఆయనను ఘనంగ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు తెలంగాణ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు టి.శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామరెడ్డి, గౌరవాధ్యక్షులు ఎం.మోహన్‌రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు జి.రమేశ్‌రెడ్డి, శామీర్‌పేట మండల అధ్యక్షులు జె.దేవేందర్‌గౌడ్, జె.అరవిందరెడ్డి, జి.మదన్‌మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితర్రులు పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డ వివాహానికి పుస్తె,మట్టెలు

**శామీర్‌పేట, ఆగస్టు 30, ప్రభాతవార్త** అలియాబాద్ గ్రామంలో ఓ పేదింటి బిడ్డ వివాహానికి ఉచితంగ పుస్తె, మట్టెలు ఆ గ్రామ మాజీ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్ వారికి అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామానికి చెందిన గాదె సత్తయ్య కూతురు వివాహానికి పుస్తె, మట్టెలు మాజీ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్ ఉచితంగ అందజేశారు. పేదింటి బిడ్డ కోసం ఆర్థికంగ ఇబ్బందులు రాకుండ ఉండటానికి చేయూత నిచ్చినందుకు వారు మాజీ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్‌కు దన్యవాదాలు తెలియజేశారు.

## రుణమాఫీపై కుటుంబ సభ్యుల నిర్ధారణ



రైతు రుణమాఫీపై రావులపల్లిలో పర్యటించిన వ్యవసాయ శాఖ అధికారులు

**కొడంగల్,ఆగస్టు 30ప్రభాతవార్త** తెలంగాణా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీపై కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం కొనసాగుతుంది.శుక్రవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో వ్యవసాయశాఖ సహయ సంచాలకులు కే.శంకర్ రాథోడ్,ఏఈఓలు రాజు రాథోడ్,సుమ, పావని,శ్రీపతిరెడ్డి తదితరులు రైతు రుణమాఫీ కార్యక్రమంలో కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల నిర్ధారణ చేశారు.

## ఎండీఎం రైస్‌ని పాఠశాల పాయింట్‌కు అందించాలి

**బొంరాస్‌పేట్,ఆగష్టు 29ప్రభాతవార్త** ఉమ్మడి బొంరాస్‌పేట్ మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజన రైస్‌ను స్కూల్ పాయింట్‌కు అందించాలని ఉపాధ్యాయులు సంభందిత ఇంచార్జ్ నోడల్ ఆఫీసర్ రవీందర్‌గౌడ్‌కు శుక్రవారం వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతు 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి పాఠశాల పాయింట్‌కు మధ్యాహ్న భోజన రైస్ అందకపోవడంతో ఆర్థికంగా రవాణా పరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.విద్యార్దులకు మధ్యాహ్న భోజనం నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని టేకులగడ తండా, సాలిండాపూర్,గట్టిగాని తండా,మదనపల్లి తండా,వడిచర్ల,దరికింది తండా,దీప్లా నాయక్‌తండా, కాకర్లగండి తండా,సూర్యానాయక్ తండా, బురాన్‌పూర్, బురాన్‌పూర్ తండా,ఎనిమిది తండా,జానకంపల్లి, మహంతిపూర్, దుప్చర్ల,కొత్తూర్ పాఠశాలలకు మధ్యాహ్న భోజన రైస్‌ను సకాలంలో పాఠశాల పాయింట్‌కు అందివావ్వలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు యూటీఎఫ్ నాయకులు గౌరారం గోపాల్,తపస్ నాయకులు ముద్దాయిపేట వెంకటేష్,సేవియా నాయక్,జ్యోతి తదితరులు వినతిపత్రంలో పేర్కొన్నారు.

## మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నవీన్‌కుమార్

**వికారాబాద్ రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త** మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆ కే నవీన్‌కుమార్ నియమితులైయ్యారు. ఐజిపి ఆఫీస్ నుంచి బదిలీపై వచ్చిన ఆయన శుక్రవారం మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా ఎస్పి కే నారాయణరెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** విద్యుత్ నిర్వహణ పనుల కారణంగా పలు కాలనీల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నారపల్లి ఏఈ వి.ప్రదీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పోచారం 33/11 కెవి ఉపకేంద్రం పరిధిలోని 11 కెవి జోడిమెట్ల ఫీడర్‌లో శనివారం ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అన్నానగర్, డాక్టర్స్ కాలనీ, జోడిమెట్ల చౌరస్తా, అరుంధ తికాలనీ, హుడాకార్తికేయ, కాకతీయ నగర్, స్వర్ణగిరికాలనీ, వైష్ణవి నగర్, చౌదరిగూడ గ్రామం కరెంట్ అరగంట పాటు ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**ఘట్‌కేసర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం లబ్దిదారులకు శనివారం చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగనుంది. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో ఉదయం 11 గంటలకు జరిగే కార్యక్రమంలో మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా 37 మంది కెఎల్, ఎస్ఎం లబ్దిదారులకు రూ.1,00,116ల చొప్పున చెక్కులను అందజేయనున్నారు. ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలు, ఘట్‌కేసర్ రూరల్ మండలానికి సంబంధించి లబ్దిదారులకు చెక్కులు ఇస్తామని కార్యక్రమానికి ముందుగానే చేరుకోవాలని ఈమేరకు ఇంచార్జ్ తహశీల్దారు కె.రాజేందర్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు, లబ్దిదారులకు సమాచారం ఇచ్చి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

## పెళ్లి ఇష్టం లేక రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

**ఘట్‌కేసర్, ఆగస్టు 30, ప్రభాతవార్త:** పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక ఓవ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మేడ్చల్ జిల్లా చర్లపల్లి-ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ల మధ్య యంనంపేట్ సమీపంలో రైలు పట్టాలపై శుక్రవారం మృతదేహం పడి ఉందని సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులకు సమాచారం రావడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుడు ఘట్‌కేసర్ ఎన్ఎన్ నగర్‌కు చెందిన వెంకటస్వామి కుమారుడు కెవి.నర్సింహ్మమూర్తి (38)గా గుర్తించారు. నాచారం కేపీపీ పవర్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న నర్సింహ్మమూర్తికి పెళ్లి సంబంధం కుదరడంతో పది రోజుల క్రితం ఎంగేజ్‌మెంట్ జరిగింది. తనకు పెళ్లి చేసుకోవడం ఇష్టం లేక శుక్రవారం యంనంపేట్ సమీపంలో రైలు పట్టాలపై పడుకొని కాజీపేట్ నుంచి సికింద్రాబాద్ వెళ్లిన రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈమేరకు శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు జీఆర్పీ పోలీసులు తెలిపారు.

### జీవిత భీమాపాలసీ కుటుంబానికి కొండంత అండ



భీమా చెక్కులను అందిస్తున్న దృశ్యం

**కొడంగల్,ఆగష్టు 30ప్రభాతవార్త** జీవిత భీమా పాలసీ కుటుంబానికి కొండంత అండగా నిలుస్తుందని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతాదేవి,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీజీఎం నరేందర్,ఆర్ఎం శ్రీనివాస్‌లు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని రుద్రారంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రుద్రారంకు చెందిన వడ్ల రాములు,బుగ్గయ్యగౌడ్‌ల కుటుంబాలకు శ్రీరామ్ లఫ్ ఇన్సూరెన్స్ తాండూర్ బ్రాంచ్ అద్వర్యంలో చెక్కులను అందజేశారు.వడ్ల రాములు,బుగ్గయ్యగౌడ్‌లు శ్రీరామ్ ఇన్సూరెన్స్‌లో జీవిత భీమా పాలసీదారులు కావడంతో పాటు వారరు ఇటీవలే మృతిచెందడం జరిగిందాన్నారు.మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరి కుటుంబానికి రూ.5,80.285 చొప్పున భీమా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ కృష్ణమాచారి,డీఓ బలిజ నాగరాజు,ఎల్లప్ప,స్ఓ శివకుమార్ పాటిల్,అనిల్‌కుమార్,రవికుమార్,రాములుగౌడ్‌లతో పాటు గ్రామస్థులు ఆనంద్‌రెడ్డి,వెంకటయ్యగౌడ్.సురేష్,భీమశంకర్ పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి

## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**షాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** పండుగలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండల ప్రజలు శాంతియుత వాతారణంలో పండుగలు జరుపుకోవాలన్నారు. వినాయక చవితి, దసర, దీపావళి పండుగలను రానున్న నేపథ్యంలో ప్రజలు కలిసి మెలిసి ఉండాలని సూచించారు. గ్రామానికి ఒక్క వినాయకుడినే పెట్టాలన్నారు.అది కూడా మూడు అడుగులు మాత్రమే ఉండాలని సూచించారు. ఎక్కడో జరిగిన సంఘటనలకు మన గ్రామాల ప్రజలు పట్టించుకోనవసరం లేదన్నారు. డీజేలు, రికార్డింగ్ కార్యక్రమాలు నిషేదమని స్పష్టం చేశారు. నిమజ్జనం కూడా ప్రశాంతంగా జరిగేలా చూడాలని సూచించారు.అందరు శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై మహేశ్వర్‌రెడ్డి, ఏఈ నరేందర్, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, ఉత్సవ కమిటీ సభ్యులు,నాయకులు ఉన్నారు.

## దామర్లపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలి



డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న పెంటారెడ్డి

**షాబాద్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని దామర్లపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని యువజన కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షుడు పెంటారెడ్డి అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ డిపో మేనేజర్ బద్రీనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ....దామర్లపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ఉద్యోగస్థులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కావున మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, నాయకులు మల్లేష్ ఉన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళా మృతి

**ప్రమాదకరంగా మారిన ఎన్.హెచ్ 44 జాతీయ రహదారి**

**రోజుకో ప్రమాదం ఎంతోమంది మృత్యువాత**

**కొత్తూర్, ఆగస్టు 30, ప్రభాతవార్త :** హైదరాబాద్ నుండి బెంగళూర్‌కు వెళ్లే జాతీయ రహదారి కొత్తూర్ వైజంక్షన్, పెంజర్ల జంక్షన్, నాట్కో కంపెనీ జంక్షన్ వద్ద రోజు రోజుకు ఓ చోట ప్రమాదం సంభవిస్తున్నాయి. ఎంతోమంది మృత్యువాత పడ్డారు. దీనిపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. శుక్రవారం కొత్తూర్ నాట్కో కంపెనీ జంక్షన్ వద్ద హైదరాబాద్ డిపో 1కి చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళా మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ఉదయం 5:45గంటల సమయంలో నాట్కో కంపెనీ జంక్షన్ వద్ద కొత్తూర్‌కు చెందిన జహంగిర్ బి(60) రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుండి రాయచూర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడం వల్ల అక్కడికక్కడే మృతి చెందింది. బస్సు డ్రైవర్ జగదీష్ వేగంగా అజాగ్రత్త, నిర్లక్ష్యంగా నడపడంతో ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతురాలి కొడుకు గౌస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు.

## నవ సమాజ నిర్మాణంలో మీడియా పాత్ర కీలకం

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఏసీపీ రంగస్వామి తీరుపై ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు**

**షాద్‌నగర్‌రూరల్, ఆగస్టు 30, (ప్రభాతవార్త) :** నవ సమాజ నిర్మాణంలో మీడియాది ఎంతో కీలక పాత్ర అని... మీడియా లేని సమాజాన్ని మనం ఊహించలేమని, అయితే మీడియా ప్రతినిధులు అప్పుడప్పుడు కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొవాల్సి వస్తున్న సమయంలో ఆత్మస్థైర్యం కోల్పోకూడదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచిం చారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మీడియా ప్రతినిధులు శుక్రవా రం కలుసుకున్నారు. ఎమ్మెల్యే శంకర్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి లకు స్థానిక ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు భానుచందర్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడు మా రం చంద్రశేఖర్ స్థానిక ఏసీపీ రంగస్వామి ఎలక్ట్రానిక్ మీడియా పట్ల వ్యవహరించిన తీరును వివరించారు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రింట మెయిన్ స్ట్రీమ్ మీడియా సమన్వయ కమిటీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు జర్నలిస్టు కేపీ, ఉపాధ్యక్షులు భాస్కర్, తదితర జర్నలిస్టుల ఆధ్వర్యంలో ప్రింట్ మీడియా ప్రతి నిధులు సహితం వారికి సంఘీభావం తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో మీడియా సమావేశం సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పట్ల స్థానిక ఏసీపీ రంగస్వామి వ్యవహరించిన తీరుని ఎమ్మెల్యే శంకర్‌కు వివరించారు.ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి న్యాయవాద సమావేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, ప్రభాతవార్త**

ఇండస్ట్రీ యాక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ ఫర్ టిబి అనే అంశంపై జరిగిన జిల్లా స్థాయి న్యాయవాద సమావేశం డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ టి.రఘునాథస్వామి అధ్యక్షతన జరిగింది. శుక్రవారం మేడ్చల్ జిల్లాలోని టిబి కార్యక్రమాలు, వాటి ప్రభావం, టిబి నివారణ, నిర్వాహణలో ప్రమేయం యొక్క కీలకపాత్ర పై చర్చలు జరిగాయి. ఇన్ఫెక్షన్ ఉన్న ప్రదేశం, వ్యక్తి యొక్క రోగనిరోధక ప్రతిస్పందనపై ఆధారపడి టిబి వివిధ మార్గాల్లో వ్యక్తం అవుతుందని డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాథస్వామి పేర్కొన్నారు. సమర్థవంతమైన నివారణ, రోగనిర్ధారణ, చికిత్స కోసం టిబి రకాలను వ్యాధి ఎలా పురోగమిస్తుంది అనే విషయాలను అర్థం చేసుకోవటం అవసరమన్నారు. క్షయవ్యాధి నిర్మూలనలో సహకారం,ప్రాముఖ్యతతో పాటు టిబి కేసు తగ్గింపు, చికిత్స విజయవంతమైన రేట్లు, అవగాహన స్థాయిలతో సహా విజయాన్ని అంచనా వేయటానికి కొలమానాలకు కూడ చర్చజరిగింది. దీనిలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీదేవి టిబి స్వభావంపై ప్రదర్శనను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సత్యవతి, డిఐసి వి.వెంకటేశ్వర్,మేనేజర్ శశిధర్, ఎంఇఓ సురేఖారెడ్డి, డిఆర్‌డిఎ దామోదర్‌రెడ్డి, పిఓ మెప్మా నాగరాజు, లేబర్ శాఖ సూపరిండెంట్ ఎనుముల రాజు పటేల్, రాష్ట్ర ప్రోగ్రామ్ మేనేజర్ పరాసా, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

**దోమ, ఆగష్టు 30 ప్రభాతవార్త** ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని పర్గి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దోమ మండల పరిషత్ కార్యాలయములో కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్ళిల్లు చేయడం కోసం తల్లితండ్రులు ఆర్థిక ఇబ్బందులుపడి పెళ్ళి చేస్తున్నారని,అలాంటి వారికి ప్రభుత్వం ఆర్థికసహాయం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ ఆర్థికసహాయాన్ని సద్వినియోగం చేసుకొనితల్లితండ్రులు ఎలాంటి ఇబ్బందులు పడరాదని సూచించారు. మండల ప్రత్యేకఅదికారి హన్మంతరావు,తహసిల్‌దార్ పురుషోత్తం,మండల పరిషత్ అబివృద్దిఅదికారి మహేశ్‌బాబు,దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు విజయ కుమార్‌రెడ్డి,సినియర్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి, బంగ్లయాదయ్యగౌడ్, వివిదశాఖల అదికారులు,తదితరులు పాల్గోన్నారు.